భోగి సందడి



మధిర: స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహిస్తున్న దృశ్యం

సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. మూడురోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు భోగి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునే మహిళలు, యువతులు ఇళ్ల ముంగిట రంగు రంగుల్లో ముగ్గులు వేశారు. వీధుల్లో భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ కష్టాలు తొలగించాలంటూ అగ్ని దేవున్ని ప్రార్థించారు. భోగి స్నానాలు చేసి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటికి వచ్చిన అతిథులు, బంధువులకు పిండి వంటకాలు పెట్టి మర్యాదలు చేశారు. హరిదాసులు, గంగిరెద్దులు, డీజే పాటలతో పల్లెలు సంక్రాంతి శోభతో ఉట్టిపడుతున్నాయి. పలువురు యువకులు ఏపీ రాష్ట్రంలోని సరిహద్దు గ్రామాల్లో నిర్వహిస్తున్న కోడిపందేలు, కోసాట, గుండాటలకు సరదాగా వెళ్లారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరారూరల్: సిరిపురం గ్రామంలో భోగి మంట వద్ద గ్రామస్తులు



వైరా: ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మసీద్‌రోడ్‌లో..



కొణిజర్ల: తనికెళ్లలో చిన్నారికి భోగిపండ్లు పోస్తున్న మహిళలు



ముదిగొండ: కమలాపురంలో..



తల్లాడలో..



సత్తుపల్లిరూరల్: చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న తల్లిదండ్రులు



కొణిజర్ల: భోగి మంటల వద్ద చిన్నారులు



కారేపల్లి: వెంకటసాయినగర్‌లో..



ఎర్రుపాలెంలో..



ఎర్రుపాలెం: గంగిరెద్దుకు ధాన్యం పోస్తున్న మహిళ



సత్తుపల్లి: పందెంలో తలపడుతున్న కోళ్లు



వైరా: ఠాగూర్ విద్యాలయంలో..



ఎర్రుపాలెం: అయ్యవారిగూడెంలో ఇంటింటా కీర్తనలు చేస్తున్న హరిదాసు



కొణిజర్ల: హరిదాసు సందడి

ఘనంగా శ్రీగోదా రంగనాథుల కల్యాణం



కల్లూరు: శ్రీ గోదా రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: ధనుర్మాసం సందర్భంగా సత్తుపల్లిలోని శ్రీగీతాజ్ఞానమందిరం, రేజర్లలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీగోదారంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ క్రతువును వేదపండితులు శ్రీమాన్ నల్లాన్‌చక్రవర్తుల రామకృష్ణమాచార్య, గిరిధరాచార్యులు, ఎస్.సీతారామానుజాచార్యులు, ఎవి కృష్ణచైతన్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఏపూరి వెంకటేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వరరావు, తిరునగరి వెంకటనర్సయ్య, శంకర్‌రావు, లీలా కృష్ణ, చెన్నారెడ్డి, ఒగ్గు పుల్లారెడ్డి, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, వసంతలక్ష్మి పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం శ్రీ చెన్నకేశవ స్వామి, గోదాదేవి కల్యాణాన్ని ఆలయ అర్చకుడు ఫణిహారం శ్రీనివాసాచార్యులు వైభవంగా నిర్వహించారు. స్వామికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, స్నపనం, పాద పక్షాళన, యజ్ఞోపవేదధారణ, నూతన వస్త్రాల సమర్పణ, మహాసంకల్పం అనంతరం మాంగల్యధారణతో స్వామివారి కల్యాణాన్ని వేద మంత్రోచ్ఛారణతో నిర్వహించారు. ఆలయంలో భక్తులకు గార్ల గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పోతగాని పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అలాగే దేవాలయానికి నర్సింహాపురం గ్రామానికి చెందిన తాళ్లూరి కృష్ణారావు, ఉమామహేశ్వరి దంపతులు రూ.12 వేలు విలువ చేసే ఇత్తడి వస్తువులను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు, అర్చకులు గోపి కృష్ణమాచార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సిద్దెల నాగరాజు, ఆలయ సిబ్బంది నాగార్జున్, రామయ్య, గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: శ్రీగీతాజ్ఞాన మందిరంలో..

ముదిగొండ: మండలంలోని ముత్తారంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో, ముదిగొండలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పురవీధులలో స్వామివారిని ఊరేగించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

కల్లూరు: కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి దేవాలయంలో ఆదివారం గోదాదేవి, రంగనాథుల కల్యాణ మహోత్సం వైభవంగా జరిగింది. ఆలయ మేనేజర్ ఎస్‌వీడీ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ శ్రీనివాస్ నగర్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథుల కల్యాణం నిర్వహించారు.



చింతకాని: శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో..



సత్తుపల్లిరూరల్: రేజర్ల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో..



ముదిగొండ: ముత్తారంలో..

క్లుప్తంగా


నో గంజా - నో డ్రగ్స్



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న పాస్టర్లు

మధిర: యువత చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉండేలా పాస్టర్లు అవగాహన కల్పించాలని హెల్త్ సూపర్ వైజర్, సామాజిక సేవకుడు లంకా కొండయ్య తెలిపారు. మధిర పట్టణంలోని హనుమాన్ కాలనీ శివారులో ఉన్న ఏసుక్రీస్తు కల్వరి ప్రార్థనా మందిరంలో ఆదివారం నిర్వహించిన మండల పాస్టర్ల కమిటీ పెద్దల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. క్షణికావేశంలో చెడు వ్యసనాలకు గురికాకుండా పాస్టర్లు చర్చిల్లో యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం నో గంజా – నో డ్రగ్స్ బ్యానర్‌ను పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆనందరావు, దయాకర్, జాషువా, జీవరత్నం, అజయ్ కుమార్, సత్యానందం, కృష్ణమూర్తి, జాన్ పీటర్ పాల్, దాసు, నతానియేలు, పాల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అలనాటి అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

వైరా: వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాల, ఠాగూర్ విద్యాలయంలో 2007–09 ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అలనాటి అధ్యాపకులను సన్మానించారు. కళాశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యాపకులు ఎంఎఫ్ రఫి, డాక్టర్ మోహన్‌రావు, నాగబోయిన లింగారావు, ఎస్బీ బాబు, కనకరత్నం, కాజా కృష్ణమూర్తి తదితరులను ఘనంగా సత్కరించారు.

కోలాహలంగా ముగ్గుల పోటీలు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



విజేతలకు బహుమతులు అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కౌన్సిలర్ లగడపాటి లక్ష్మీరాజ్యం, మాదినేని సునీత, లక్ష్మీబాయి, డాక్టర్ కోటయ్య, జీఎంటీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, ఆర్‌సీ లగడపాటి ప్రభాకర్‌రావు, కుర్రా సుమన్, రామకృష్ణ, మహాలక్ష్మి, నీరజ, పుష్పలత, శ్రీదేవి, బుచ్చి రామారావు, రాజారావు, చక్రవర్తి పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఏఐటీయూసీ నాయకుడు రామాంజనేయులు

సత్తుపల్లిరూరల్: ఏఐటీయూసీ జాతీయ మహిళా సమాఖ్య(ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో ఆదివారం సత్తుపల్లి శ్రీకృష్ణుడి గుడిరోడ్‌లో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కోలాహలంగా జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.2,016లు కె.అపర్ణ, ద్వితీయ బహుమతి రూ.1016లు తూములూరి లలిత, మూడో బహుమతి రూ.516లు సత్యహరితలతో పాటు మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, డీఎస్‌పీఎస్ జిల్లా నాయకులు ఆనందరావు, యోబు, లక్ష్మి, రామారావు, కృష్ణవేణి, యశోద, సంధ్య, సత్తార్, రవి పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో..



బహుమతులు అందిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి, ఎస్సై రవి

ఏన్కూరు: మండలంలోని ఆరికాయలపాడులో గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు ఎంపీపీ వరలక్ష్మి, ఎస్సై బాదావత్ రవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్తమ్మ, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయిబాబా, సీపీఎం రైతు సంఘం జిల్లా నాయకులు రాంబాబు, అచ్చయ్య, రామయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా, రైతు సంఘాల ఆధ్వర్యంలో..

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో ఆదివారం మహిళా, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో.. ప్రథమ బహుమతిని గుడ్రాల నిఖిత గెలుపొందారు. ద్వితీయ, తృతీయ బహుమతులతో కన్సోలేషన్ బహుమతులందజేశారు. ఈ పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా తన్నీరు కృష్ణవేణి, ముదిగొండ సంధ్య వ్యవహరించారు. ఈ ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐలూరి లక్ష్మి, మహిళా సంఘం మండల కార్యదర్శి శీలం ఫకీరమ్మ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, కట్టా దర్గయ్య, నిర్మల, దూళ్ల జనార్ధన్, ఐలూరి రామి రెడ్డి, పాముర్తి సత్యం, తెనాలి కృష్ణమ్మ, కట్టా లక్ష్మి, రామకృష్ణారెడ్డి, గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలోని సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలకు పెద్ద ఎత్తున హాజరై ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పీవీరావు, వెంకటేశ్వరరావు, గోపాలరావు, హన్మంతురావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు



క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

కారేపల్లి: కారేపల్లి యూత్ ఆధ్వర్యంలో కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో కారేపల్లి టౌన్‌స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆదివారం కారేపల్లి ధోని థండర్, కారేపల్లి బీసీ కాలనీ జట్లు పోటీ పడగా.. ఇరుజట్ల స్కోర్లు సమానం కావటంతో డ్రాగా ముగిసింది. అనంతరం సూపర్ ఓవర్‌లో ధోని థండర్ ఒకే ఓవర్ 27 పరుగులు చేయగా, బీసీ కాలనీ జట్టు కేవలం 5 పరుగులే చేసి ఓటమి చవిచూసింది. ధోని థండర్ జట్టులో అమీర్ సూపర్ ఓవర్‌లో ఒక్కడే 25 పరుగులు చేసి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. అనంతరం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో కారేపల్లి భారత్‌నగర్ జట్టుపై కారేపల్లి బీసీ కాలనీ2 జట్టు గెలుపొందింది.

బీఆర్ఎస్ నుంచి సీపీఐలో చేరిక

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతి గ్రామంలో సుమారు 10 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సీపీఐ మండల సమితి నాయకుల సమక్షంలో ఆదివారం సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్‌లు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి లేక కమ్యూనిస్టులతోనే భవిష్యత్ సాధ్యమని నమ్మి సీపీఐలో చేరినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోత్ భరత్, కంపసాటి వెంకన్న, స్థానిక నాయకులు జీవీ లక్ష్మీనారాయణ, సుదర్శన్, వెంకటేశ్వర్లు, సంసోను, మురళి, ముత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

17న సర్వసభ్య సమావేశం

ఏన్కూరు: ఈ నెల 17న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావలసిందిగా కోరారు.

మాజీ మంత్రి సంభాని జన్మదిన వేడుకలు

సత్తుపల్లి: మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను ఆదివారం సత్తుపల్లిలో నిర్వహించారు. సంభాని చంద్రశేఖర్ కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో కొత్రపాటి సాల్మన్‌రాజు, గోళ్ల అప్పారావు, బైరెడ్డి మనోహర్ రెడ్డి, దుర్గాప్రసాద్, రాజబాబు, కృష్ణకుమారి, సత్యనారాయణ, కృష్ణయ్య, కృష్ణ, లక్ష్మారెడ్డి, శ్రీనివాసరావు, సీతయ్య పాల్గొన్నారు.